విద్యతోనే బంగారు భవిష్యత్

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 23 : విద్యతోనే బంగారు భవిష్యత్ ఉంటుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం క్యాంప్ కార్యాలయంలో మైనార్టీ గురుకుల బాలుర-1 అడ్మిషన్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఉచిత అడ్మిషన్లు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లుబ్నా వహీదా అలీ జాబ్రీ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

దశలవారీగా సమస్యలు పరిష్కరిస్తాం

- పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

ధన్వాడ, జనవరి 23 : గుడ్‌మార్నింగ్ నారాయణపేట్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ధన్వాడ మండల కేంద్రంలో మార్నింగ్‌వాక్ కార్యక్రమాన్ని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపడుతామన్నారు. కస్తూర్బాగాంధీలో తాగునీటి ఎద్దడి ఉందని, పరిష్కరించాలని అధికారులకు సూచించారు. గ్రామానికి సీసీ రోడ్డు, మురుగుకాల్వల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ముదిరాజ్‌లు, పద్మశాలి సంఘం సభ్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజేందర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, నరహరి, రహిమన్‌ఖాన్, రఘువీర్, సత్యారెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి ఉన్నారు.

సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

ఒకేషనల్ కళాశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 23 : జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్‌పల్లి సమీపంలో గల మైనార్టీ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మహ్మద్ షమీ ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంఎల్‌టీ, సీఎస్ కోర్సులో చేరేందుకు ఆసక్తి గల మైనార్టీ విద్యార్థులు పిబ్రవరి 23 వ తేదీ వరకు ట్రీమ్రిస్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు 720799 8951 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

హుండీ లెక్కింపు

మక్తల్ అర్బన్, జనవరి 23 : పడమటి ఆంజనేయస్వామి హుండీ ఆదాయం రూ. 6,51,716 వచ్చినట్లు ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం భక్తులు మొక్కుబడిగా సమర్పించిన వెండి, బంగారు, నగదు లెక్కించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్యాం సుందర్‌చారి, పూజారి ప్రాణేశ్‌ఆచారి, అరవింద్‌చారి, సిబ్బంది శ్రీనివాస్, మల్లికార్జున్‌రావు, సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మరికల్‌లో నాటక ప్రదర్శన

మరికల్, జనవరి 23 : అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠాపన సందర్భంగా సోమవారం రాత్రి స్థానిక హన్‌మాన్‌వాడ ఆంజనేయస్వామి ఆలయం వద్ద భక్తులు రామాంజనేయ యుద్ధం యక్షగానం నాటికను ప్రదర్శించారు. నాటక ప్రదర్శనకు పంతులుగా వీరన్న వ్యవహరించారు. నాటక ప్రదర్శనలో హన్మిరెడ్డి, రామస్వామి, కొండన్న, తిరుపతయ్య, బుచ్చిరెడ్డి, రాజు, శ్రీనివాసులు, రాకేశ్, యాదయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు కబడ్డీ పోటీలు

దామరగిద్ద, జనవరి 23 : మండలంలోని కానుకుర్తి పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం కబడ్డీ పోటీలు నిర్వహించారు. అండర్-17 బాలుర విభాగంలో మోహన్, రాజు, బాలికల అండర్-17 విభాగంలో ఐశ్వర్య, అనిత జట్లులు ఫైనల్‌కు చేరుకున్నాయి. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటప్ప, ఉపాధ్యాయులు విశ్వనాథ్, శివరాములు, సునీత, సంతోష్‌కుమార్, కాశప్ప, కవిత, గోదావరి, బాలరాజు, ప్రవీణ్, రాయప్ప, శరణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికలకు సిద్ధం కావాలి

- కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు పంకజ్, సంతోష్

వీసీకి హాజరైన కలెక్టర్ రవినాయక్, అధికారులు

మహబూబ్‌నగర్, జనవరి 23 : ఎంపీ జరుగనున్న ఎన్నికలకు పూర్తిస్థాయిలో సమయత్తం కావాల్సిన అవసరం ఉందని కేంద్రం ఎన్నికల సంఘం అధికారులు పంకజ్, సంతోష్ అన్నారు. మంగళవారం డిల్లీ నుంచి వీసీ ద్వారా కలెక్టర్ జి.రవినాయక్‌తో మాట్లాడారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న సమయంలో డబ్బు, మద్యం పంపిణీకి అడ్డుకట్ట వేయాలన్నారు. ఎన్నికల సీజర్ మానిటరింగ్ సిస్టమ్ (ఈఎస్ఎంఎస్)ను పవర్‌పాయింట్ ప్రజెన్‌టేషన్ ద్వారా వివరించారు. సీజ్ చేసే నగదు, మద్యం వివరాలను ఈఎస్ఎంఎస్ పోర్టల్‌లో మొబైల్ యాప్ ద్వారా నమోదు చేయవచ్చన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా గత ఎన్నికల్లో రూపొందించిన క్యూఆర్ కోడ్‌ను లక్షా 38వేల మంది వినియోగించుకున్నారని, రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో యాప్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. వీసీలో కలెక్టర్ రవినాయక్, అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డీసీవో సుధాకర్, జిల్లా ఆడిట్ అధికారి శ్యాంసుందర్ పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన కలెక్టర్

నారాయణపేట రూరల్, జనవరి 23 : టీఎం కరాటే బుడోకాన్ ఇంటర్నేషనల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఈనెల 19, 20, 21 తేదీల్లో నిర్వహించిన కరాటే పోటీల్లో పేట విద్యార్థులు ప్రతిభ కనబర్చి పతకాలను సాధించారు. వైశాలి, నితిన్, రక్షిత, సుదీప్‌గౌడ్ ప్రథమ, వరుణ్‌తేజ, కార్తీక్ ద్వితీయ, స్రవంతి, కార్తీక్, నాగరాజు తృతీయ బహుమతులు సాధించారు. వీరిని మంగళవారం కలెక్టర్ కోయ శ్రీహర్ష, అడిషనల్ కలెక్టర్ మయాంక్‌మిట్టల్ అభినందించారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్లు అశోక్,అ నురాధ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పాఠశాలల తనిఖీ

హన్వాడ, జనవరి 23 : మండలంలోని పెద్దదర్పల్లి, టంకర గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను మంగళవారం ఎంఈవో రాజు నాయక్ తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు.

27న కార్యవర్గ సమావేశం

నారాయణపేట టౌన్, జనవరి 23 : ఈనెల 27న నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాశీనాథ్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. రాజ్యాధికారం కోసం జరిగే ఉద్యమంలో బీసీలంతా చైతన్యవంతంగా ముందుకుకదలాలన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మాగనూరు, జనవరి 23 : రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై మల్లేశ్ మంగళవారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. మండలంలోని మందిపల్లి నుంచి కొల్పూర్ వైపుగా అక్రమంగా రెండు ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలిస్తుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టు కొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారన్నారు. ట్రాక్టర్ల యజమాని సదాశివపై కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

జాతీయ స్థాయిలో రాణించాలి

పాలమూరు, జనవరి 23 : ఈనెల 27 వ తేదీన తమిళనాడులోని దిండిగల్‌లో నిర్వహించే యోగా పోటీలకు వాగ్దేవి జూనియర్ కళాశాలకు చెందిన సుప్రజ ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ వెంకట్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు.

సరస్వతీదేవి విగ్రహావిష్కరణ

ఊట్కూర్, జనవరి 23 : ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మండలంలోని అమీన్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో ఎమ్మెల్యే చేతుల మీదుగా చదువుల తల్లి సరస్వతీ దేవి విగ్రహావిష్కరణ చేశారు. సర్పంచ్ యశోద తన భర్త జ్ఞాపకార్థం సరస్వతీమాత విగ్రహాన్ని ఏర్పాటు చేయించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అనిత, మాజీ విండో చైర్మన్ నారాయణరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు యజ్ఞేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

సరస్వతీ మాత విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

మోసాల నుంచి ప్రజలను కాపాడాలి

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, జనవరి 23 : ప్రజలను వ్యాపార మోసాల నుంచి రక్షించడానికి పోలీసుల మద్దతు మరింత అవసరమని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కన్స్యూమర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు ఆడమ్స్ కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కన్స్యూమర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలతో మమేకమై వివరాలు సేకరించి అధికారుల పరిస్థితులను పరిశీలించామని తెలిపారు. పోలీసు సిబ్బంది సహకారంతో తనిఖీలు చేపట్టి ప్రజలను ప్రత్యక్ష వ్యాపార మోసాలు, కల్తీల నుంచి కాపాడాలని కోరారు. కొనుగోలుకు బిల్లు ఇవ్వకపోవడం, అధికారుల తనిఖీలు లేకపోవడంతో ప్రజలు మరింత మోసపోతున్నారన్నారు. సమావేశంలో సొసైటీ ఉమ్మడి జిల్లా నాయకులు వెంకట్‌రెడ్డి, ఎండీ ముస్తాఫా, వెంకటేశ్ ఉన్నారు.

టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ

జడ్చర్ల, జనవరి 23 : జిల్లా స్థాయిలో నిర్వహించిన గణిత ఫోరం టాలెంట్ టెస్ట్‌లో బాదేపల్లి ఉన్నత పాఠశాల లో పదో తరగతి విద్యార్థి చరణ్ జిల్లాలో ప్రథమ బహుమతి పొందాడు. మంగళవారం మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి గణిత ఫోరం పోటీల్లో చరణ్ ఉత్తమ ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానం పొందాడు. డీఈవో నరేందర్ అభినందించారు. ఈనెల 31న నిజామాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో చరణ్ పాల్గొననున్నట్లు తెలిపారు.

ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- టెలీకాన్ఫరెన్స్‌లో మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్, జనవరి 23 : ఓటరు జాబితా సవరణకు వచ్చిన ప్రతి ఫిర్యాదును వెంటనే పరిష్కరించేందుకు అధికారులు చర్య లు తీసుకోవాలని కలెక్టర్ రవినాయక్ ఆదేశించారు. మంగళవారం ఓటరు జాబితా సవరణలో భాగంగా వచ్చిన అభ్యంతరాలు, కొత్త ఓటరు నమోదు, తదితర అంశాలపై ఈఆర్వో లు, ఏఈఆర్‌వోలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. సోమవారం ఒక్క రోజే జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో 7,892 మంది దరఖాస్తు చేసుకోగా, పరిష్కార దిశగా తీసుకున్న చర్యలు అభినందనీయమన్నారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా వచ్చిన ఫారాల పరిష్కారంతో పాటు నూతనంగా ఓటరు నమోదుకై వస్తున్న ఫారాలపై దృష్టి సారించాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పెండింగ్‌లో ఉన్న అభ్యంతర ఫారా లు, నూతనంగా స్వీకరించిన ఫారాల వివరాలను మండలాల వారీగా సమీక్షించారు. టెలీ కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు కలెక్టర్ మోహన్‌రావు, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఎన్నికల విభాగం అధికారి అఖిలప్రసన్న, అధికారులు ఉన్నారు.

నులిపురుగులను నివారించాలి

మహబూబ్‌నగర్, జనవరి 23 : పిల్లల్లో నులిపురుగులను నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రవినాయక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ సముదాయంలో వైద్య అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వచ్చే నెల 12వ తేదీన జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటి నుంచి 19ఏండ్లలోపు పిల్లలకు నులిపురుగులు ఉంటే రక్తహీనత, పోషాకహార లోపం, ఆకలి లేకపోవడం, కడుపునొప్పి వంటి సమస్యలతో బాధపడుతారన్నారు. ఈ సమస్యలు రాకుండా ఉండాలంటే కచ్చితంగా నులి పురుగుల నివారణ మాత్రలను అందించాలని సూచించారు. ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు మాత్రలు పంపిణీ బాధ్యత తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 19ఏండ్లలోపు వారు 2,45,789 మంది ఉన్నారన్నారు. రెండేండ్ల లోపు వారికి సగం మాత్ర, రెండు నుంచి మూడేండ్లలోపు వారికి ఒక మాత్ర, మూడు నుంచి 19ఏండ్లలోపు వారికి ఒక మాత్ర పంపిణీ చేయాలన్నారు. జిల్లాలో 2లక్షల 88వేల మాత్రలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సమావేశంలో మెడికల్ అధికారి అజార్ తదితరులు పాల్గొన్నారు.

రక్తహీనతను నివారించాలి..

ఉన్నత పాఠశాల, కళాశాల విద్యార్థుల్లో రక్తహీనతను నివారించేందుకు ఈనెల 24వ తేదీ నుంచి 45రోజులపాటు 'ఎనీమియా ముక్త మహబూబ్‌నగర్' కార్యక్రమం కింద పిల్లలందరికీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ రవినాయక్ వెల్లడించారు. మంగళవారం ఐడీవోసీలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్షించారు. జనవరి 30 నుంచి రెండు వారాలపాటు కుష్ఠువ్యాధి నివారణకు జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఒంటిపై తెల్లమచ్చలు, స్పర్శ లేకుండా ఉన్నవారిని గుర్తించి వారికి పరీక్షలు నిర్వహించి చికిత్స ఇవ్వాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కృష్ణ, డీఐవో శంకర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలను నివారించాలి..

రోడ్డు ప్రమాదాలు నివారణకు కృషి చేయాలని కలెక్టర్ రవినాయక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ సముదాయంలో ఈనెల 15 నుంచి ఫిబ్రవరి 14వ తేదీ వరకు నెల రోజులపాటు నిర్వహించనున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు.

ఏర్పాట్లు చేయాలి..

జిల్లా ఎస్పీ కార్యాలయ పరిధిలోని పరేడ్ మైదానంలో గణతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రవినాయక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ సముదాయంలో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. పరేడ్ మైదానంలో ఉదయం 9గంటలకు జాతీయ జెండాను ఎగరవేయడం జరుగుతుందన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

నవాబ్‌పేట, జనవరి 23 : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని కారుకొండ ఉన్నత పాఠశాల హెచ్ఎం దశరథ్‌నాయక్ అన్నారు. మంగళవారం ఎస్ఎంసీ చైర్మన్ చెన్నయ్య రూ. 30వేలు సొంత డబ్బులు వెచ్చించి 250 మంది విద్యార్థులకు టై, బెల్టులు, బ్యాడ్జీలు అందజేశారు. అలాగే గ్రామానికి చెందిన యువజన సంఘం అధ్యక్షుడు రమేశ్ రూ. 20వేలు వెచ్చించి విద్యార్థులకు ఐడీకార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వారి ని సన్మానించారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

బాలానగర్, జనవరి 23 : మండలంలోని పెద్దరేవల్లిలో తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సాధు వెంకట్‌రెడ్డి మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు.

కోస్గి లో అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

మూసాపేట, జనవరి 23 : అనుమానాస్పదంగా ఓ యువకుడు మృతి చెందిన ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు కథనం మేరకు మూసాపేట మండలం తుంకినీపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డు సమీపంలో ఉన్న గుట్టపైకి మంగళవారం ఉపాధి కూలీ పనుల కోసం కూలీలు వెళ్లారు. వారిలో నారాయణ అనే కూలీ అటువైపుగా వెళ్తూ చెట్ల చాటున ఎవరో కూర్చున్నట్లు కనిపిస్తే ఎవరు అని పిలిచినా పలకక పోవడంతో దగ్గరకు వెళ్లి చూశాడు. అక్కడ గుర్తు తెలియని వ్యక్తి చెట్టుకు ఉరి వేసి ఉండడంతోపాటు, శరీరం మొత్తం కుళ్లిపోయి ఉంది. అది చూసిన నారాయణ భయంతో రోడ్డుపై పరుగులు పెడుతూ విషయాన్ని గ్రామస్తుల దృష్టికి తీసుకెళ్లాడు. దీంతో గ్రామానికి చెందిన నర్సింహ గ్రామస్తులతో అక్కడికి వచ్చి తన కూతురు స్వాతి భర్త రాజు(35)గా గుర్తించారు. కాగా రెండు నెలలుగా తుంకినిపూర్ గ్రామానికి వచ్చి పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్సై శ్రీనివాసులు సిబ్బందితో అక్కడికి చేరుకొని అతను ఉరి వేసుకున్న చెట్టు పూర్తిగా కిందకు ఉండడంతోపాటు, అతను ఉరి వేసుకోవడానికి గల సరైన కారణాలు కూడా తెలియకపోవడంతో ఘటనా స్థలంలో అనవాళ్లను సేకరించారు. శవ పరీక్షల నిమిత్తం రాజు మృతదేహాన్ని జిల్లా దవాఖానకుతర లించారు.

ప్రణాళికా బద్ధంగా చదివి మంచి ఫలితాలు సాధించాలి

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), జనవరి 23 : విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదివి పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని డీఈవో రవీందర్ పేర్కొన్నారు. మంగళవారం కౌకుంట్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అలాగే పేరూర్, అప్పంపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో తనిఖీలు నిర్వహించిన డీఈవో ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థులు సంఖ్య, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలపై పట్టు సాధించేందకు జిల్లా విద్యాశాఖ ప్రత్యేకంగా స్టడీ మెటీరియల్‌ను తయారు చేశామని, విద్యార్థులు వీటిని శ్రద్ధగా చదివి పరీక్షలపై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఎంవో బాలు యాదవ్, హెచ్ఎంలు సుమన్, రవిశంకర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

మిడ్జిల్, జనవరి 23 : ప్రేమ వివాహం చేసుకొని రక్షణ కల్పించాలని నూతన వధూవరులు మంగళవారం మిడ్జిల్ పోలీసులను ఆశ్రయించారు. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని తముడకుంట తండాకు చెందిన శ్రీరామానాయక్, కొత్తూర్ గ్రామానికి చెందిన కీర్తి ఏడాదిగా ప్రేమించుకున్నారు. ఇద్దరి కులాలు వేరు కావడంతో ఇంట్లో ఒప్పుకోరని ఈనెల 21న మహబూబ్‌నగర్ జిల్లా మన్యంకొండలో వివాహం చేసుకున్నారు. ఇద్దరు కుటుంబ సభ్యులతో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసులను ఆశ్రయించారు. మేజర్లు కావడంతో చట్ట ప్రకారం వారి సొంత నిర్ణయం తీసుకునే హక్కు ఉండడంతో పోలీసుల సమక్షంలో వారి పెద్దలను పిలిచి మాట్లాడారు.

గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలి

నారాయణపేట, జనవరి 23 : మైనార్టీ గురుకుల పాఠశాలలను మైనార్టీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి గోవిందరాజన్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో 5వ తరగతిలో ప్రవేశాలకు సంబంధించిన బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 80 సీట్లకు గానూ 51 సీట్లు మైనార్టీ విద్యార్థులకు, మిగతావి ఇతరులకు కేటాయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఖాజా మహబూబ్ ఖాన్, సిబ్బంది అబ్దుల్ అలీం, కాశీం హుస్సేన్, ఖదీర్, జహంగీర్, శివశంకర్ పాల్గొన్నారు.

భూత్పూర్ : అమిస్తాపూర్‌లో నేతాజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న యువకులు

దేవరకద్ర రూరల్ : కౌకుంట్లలో నేతాజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న యువకులు

ఊట్కూర్ : నేతాజీకి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

నవాబ్‌పేట : నివాళులర్పిస్తున్న సీనియర్ సిటిజన్ ఫోరం ఫోరం సభ్యులు

నేతాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలి

- జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య

జడ్చర్ల/జడ్చర్లటౌన్, జనవరి 23 : నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా మంగళవారం జడ్చర్లలోని నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ విభాగంలో ఆధ్వర్యంలో నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే నేతాజీ చౌక్‌లో యువజన సంఘం ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పీయ చిన్నమ్మ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఎన్‌సీసీ అధికారి యాదయ్య, రాష్ట్ర సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ శివకుమార్, నాయకులు రవింకర్, జీవన్‌గుండప్ప, కౌన్సిలర్లు లత, రమేశ్ పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్ : జడ్చర్లలో నేతాజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీవైస్‌చైర్మన్

భూత్పూర్ మండలంలో..

భూత్పూర్, జనవరి 23 : పట్టణంలోని అమిస్తాపూర్‌లో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన సంఘం అధ్యక్షుడు నవీన్ నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం మాజీ ఆగిరి సత్యం, సభ్యులు ఆనంద్, మశ్చందర్, రాజేశ్, నరేందర్, రవి పాల్గొన్నారు.

కౌకుంట్ల, చిన్నచింతకుంట మండలాల్లో..

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), జనవరి 23 : కౌకుంట్ల, చిన్నచింతకుంట మండల కేంద్రాలతోపాటు పలు గ్రామాల్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

కృష్ణ మండలంలో..

కృష్ణ, జనవరి 23 : మండలంలోని గుడెబల్లూర్‌లో జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో మంగళవారం సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహించారు.

ఊట్కూర్ మండలంలో..

ఊట్కూర్, జనవరి 23 : నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని మంగళవారం చిన్నపొర్ల జెడ్పీహెచ్ఎస్, నిడుగుర్తి యూపీఎస్‌లో ఘనంగా నిర్వహించారు. చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు ఉపన్యాసపోటీలు నిర్వహించారు.

రాజాపూర్ మండలంలో..

రాజాపూర్, జనవరి 23 : నేతాజీ సుభాస్ చంద్రబోస్ జయంతిని మంగళవారం మండలంలోని అగస్త్య పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబోస్ చిత్రపటానికి విద్యార్థులు, ఏబీవీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ సురేందర్, బాలరాజు, ప్రశాంత్, బాలు తదితరులు పాల్గొన్నారు.

మరికల్‌లో..

మరికల్, జనవరి 23 : స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని మంగళవారం మరికల్ యువక మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాలికల ఉన్నత పాఠశాలలో నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోవర్ధన్, ఎంపీటీసీ గోపాల్, మండలి అధ్యక్షుడు రవికిరణ్, కార్యదర్శి రాఘవేంద్ర, హెచ్ఎం మనోరంజని ఉన్నారు.

నారాయణపేట రూరల్ : నేతాజీ చిత్రపటానికి పూజలు చ